www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 4 ఫిబ్రవరి 2025 | 5 | కాకినాడ



కమిషనర్‌గా అసిస్టెంట్ కలెక్టర్ బాధ్యతలు

ప్రజాశక్తి - సామర్లకోట

మున్సిపల్ స్వతంత్ర కమిషనర్‌గా అసిస్టెంట్ కలెక్టర్ హెచ్.ఎస్.భావన సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ పాలన, విధులపై అవగాహన కోసం ఈ నెల 23వ తేదీ వరకూ ఆమె స్వతంత్ర కమిషనర్‌గా విధులు నిర్వర్తించనున్నారు. కార్యాలయానికి విచ్చేసిన ఆమెకు మున్సిపల్ కమిషనర్ ఎ.శ్రీవిద్య ఆధ్వర్యంలో అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులను పరిచయం చేసుకుని వారి విధులు, మున్సిపల్ చట్టాలను అడిగి తెలుసుకున్నారు.

స్వాగతం పలుకుతున్న కమిషనర్

చదివేదెలా..?

- నేటికీ అందని టెన్త్ స్టడీ మెటీరియల్
- సమీపిస్తున్న పరీక్షల గడువు
- విద్యార్థులకు తప్పని ఇబ్బందులు
- పట్టించుకోని కూటమి సర్కార్

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

10వ తరగతి పరీక్షలు విద్యార్థులకు చాలా కీలకం. ఈ పరీక్షలు వారి భవిష్యత్తును ప్రభావితం చేస్తాయి. పరీక్షలను విజయవంతంగా అధిగమించడానికి విద్యార్థులు క్రమబద్ధమైన, సమయపూర్వకమైన ప్రణాళికతో శ్రమిస్తారు. టెన్త్ తర్వాత వారు ఎంచుకునే కోర్సులు, వృత్తి విద్యా కోర్సులు, సర్టిఫికెట్ కోర్సులు, పాలిటెక్నిక్, డిప్లొమా వంటివి వారి భవిష్యత్తుకు కీలకంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో మార్చి 17 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అయితే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వం ప్రతి ఏడాది ప్రత్యేకంగా స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేస్తూ వస్తుంది. పరీక్షలు సమీపిస్తున్న వేళ మెటీరియల్ పంపిణీ విషయంలో ఈ ఏడాది సర్కారు చేతులెత్తేయడంతో చదివేదెలా అంటూ విద్యార్థులు తలలు పట్టుకుంటున్నారు.

కాకినాడ జిల్లాలో 457 పాఠశాలల్లో 27,498 మంది 10వ తరగతి రెగ్యులర్ విద్యార్థులు ఉన్నారు. వీరిలో 13,763 మంది బాలురు, 13,735 మంది బాలికలు ఉన్నారు. మార్చి 17 నుంచి 142 కేంద్రాల్లో పరీక్షలు జరగనున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. పరీక్షల నిర్వహణకు యంత్రాంగం ఏర్పాట్లు చేస్తుంది. ఇదిలా ఉండగా రాష్ట్ర వ్యాప్తంగా ఒకే ప్రణాళికను విద్యాశాఖ తయారు చేసింది. ఆ ప్రణాళిక ప్రకారం చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకంగా సబ్జెక్టు నిపుణులతో తయారు చేయించిన స్టడీ మెటీరియల్‌ను అందజేయాల్సి ఉంది. అయితే ఇంతవరకు ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టలేదు. స్టడీ మెటీరియల్ ఇచ్చేందుకు తమ వద్ద నిధులు లేవంటూ విద్యార్థులపైనే భారం వేస్తోంది. ప్రతి ఏడాది జడ్‌పి నుంచి స్టడీ మెటీరియల్‌ను అందజేసేవారు. ఈ ఏడాది ఇప్పటివరకు ప్రభుత్వం పంపిణీకి సంబంధించి ఎటువంటి ఏర్పాట్లు చేయలేదు. గతంలో పాలన సాగించిన టిడిపి, వైసిపి ప్రభుత్వాలు సకాలంలోనే విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేశాయి. అయితే ఈ సారి ఎందుకో కూటమి ప్రభుత్వం దీనిపై పెద్దగా దృష్టి పెట్టినట్టు కనిపించడం లేదు.

విద్యార్థులపైనే పిడిఎఫ్ ప్రింట్ల భారం

రాష్ట్ర విద్యాశాఖ తయారు చేసిన క్వశ్చన్ బ్యాంక్, మోడల్ ప్రశ్న పత్రాలతో కూడిన బుక్లెట్లను పిడిఎఫ్ ఫైల్ రూపంలో వచ్చిన వాటిని అలాగే స్కూళ్లకు పంపిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. వాటిని ప్రింట్ తీసుకుని చదువుకోవాలని సూచిస్తున్నట్లు విద్యార్థులు వాపోతున్నారు. లాంగ్వేజెస్ బుక్ లెట్ 198, నాన్ లాంగ్వేజెస్ 218 పేజీలు ఉండడంతో ప్రింటింగ్ తీయించుకుని చదవు కోవాలంటే విద్యార్థులకు అదనపు భారం తప్పడం లేదు. పేద, మధ్యతరగతి విద్యార్థులు నగదు వెచ్చించి ప్రింట్ తీయించుకోవడానికి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఒక్కో పేపర్‌కు కనీసం రూ. 2 నుంచి రూ.3 చొప్పున లెక్కించినా రూ. వెయ్యి పైనే ఖర్చు అవుతోంది. ఇలా మొత్తం విద్యార్థుల సంఖ్యను అనుగుణంగా చూస్తే వారిపై దాదాపు రూ.2.74 కోట్ల భారం పడుతోంది.

40 రోజులే గడువు

వచ్చేనెల 17 నుంచి 31వ తేదీ వరకు 10వ తరగతి పరీక్షలు జరగనున్నాయి. కేవలం 40 రోజులే గడువు ఉంది. ఇప్పటికే విద్యాశాఖ అధికారులు 100 రోజుల ప్రణాళికతో సన్నద్ధం చేస్తున్నారు. అయితే ఏటా ప్రభుత్వం స్టడీ మెటీరియల్ రూపొందించి ఇచ్చేది. అయితే ఈ ఏడాది అటువంటి ప్రయత్నమేమీ చేయకపోవడంతో విద్యార్థులు ప్రభుత్వ తీరుతో మండిపడుతున్నారు.

ఎలా సన్నద్ధమవుతారు..?

ప్రభుత్వం ఈ ఏడాది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఇవ్వకపోవడంతో సాధనకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మెరుగైన ఫలితాల కోసం ప్రయత్నం చేస్తున్నట్లు ప్రకటనలకే పరిమితం అవుతున్నారు. అలాగే లాంగ్వేజెస్, నాన్ లాంగ్వేజెస్ బుక్ లెట్ పిడిఎఫ్ ఫైల్స్‌ను ప్రింట్ తీయించుకోవాలంటే విద్యార్థులపై అదనపు భారం పడుతుంది. తక్షణమే ప్రభుత్వం విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను అందించేందుకు చర్యలు తీసుకోవాలి.

- ఎం. సూరిబాబు, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి, కాకినాడ

జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న యూనియన్ నాయకులు

సూపర్‌వైజర్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కాకినాడ

ఆశ వర్కర్లను వేధింపులకు గురి చేస్తున్న కాట్రావులపల్లి పిహెచ్‌సి హెల్త్ సూపర్‌వైజర్ కనకరాజుపై చర్యలు తీసుకోవాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్రమళ్ళ పద్మ, నర్ల ఈశ్వరి డిమాండ్ చేశారు. సోమవారం జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాను కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాట్రావులపల్లి పిహెచ్‌సిలో కొంతకాలం కిందట లంచాల బాగోతం బయటపడిందన్నారు. ఇప్పుడేమో హెల్త్ సూపర్‌వైజర్‌గా పని చేస్తున్న కనకరాజు మహిళల పట్ల చాలా అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. మద్యం సేవించి ప్రజల మధ్యలో ఆశ వర్కర్లను అవమాన పరుస్తున్నారని ఆరోపించారు. సూపర్‌వైజర్‌కు సంబంధం లేకపోయినా ఆశ కార్యకర్తలకు ఫోన్లు చేసి ఎక్కడున్నారు? ఏం చేస్తున్నారు? అని పదే పదే వేధించడం జరుగుతుందని అన్నారు. ఎఎన్ఎం, ఆశ వర్కర్ల పట్ల ప్రవర్తిస్తున్న తీరును మెడికల్ ఆఫీసర్ దృష్టికి తీసుకువెళ్లినా, ఆయన సైతం సూపర్‌వైజర్‌కు వత్తాసు పలుకడం బాధాకరమని అన్నారు. తక్షణమే సంబంధిత సూపర్‌వైజర్‌పై చర్యలు తీసుకోవాలని జెసిని కోరినట్లు వారు తెలిపారు.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం

ప్రజాశక్తి - పిఠాపురం

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని సిపిఎం మండల కన్వీనర్ కె.చిన్న విమర్శించారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి రావలసిన ప్రత్యేక హోదా, విభజన హామీలను ఏమాత్రం పరిగణనలోకి తీసుకోలేదన్నారు. మధ్యతరగతి ప్రజలకు ఇన్‌కం టాక్స్ పరిధిని పెంచడం తప్ప బడ్జెట్‌లో ఏమీ లేదన్నారు. కేంద్ర విద్యా సంస్థలు, వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు నిధులు కేటాయించలేదన్నారు. కడపలో స్టీల్ ప్లాంట్, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలు భర్తీ, ఉపాధి హామి పథకానికి నిధులు కేటాయింపులు లేవన్నారు. గత బడ్జెట్ కంటే స్కీం వర్కర్లకు రూ.5 వేల కోట్లు తగ్గించిందన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను పక్కన పెట్టిన కూటమి ప్రభుత్వ పెద్దలు ఢిల్లీ ఎన్నికల్లో బిజెపికి ఓట్లు వేయాలని కోరడం దుర్మార్గమని అన్నారు. రాష్ట్రం కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోనేటి రాజు, కె.మణి, నాగేశ్వరరావు, జి.వీరబాబు, సూర్యనారాయణ, స్టాలిన్, శ్రీను, రాజేష్, వి.నాగు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు

జడ్‌పి భూములను పరిరక్షించాలని వినతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని జార్జిపేట పంచాయితీ ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న జడ్‌పి భూములను పరిరక్షించాలని ప్రజాసంఘాల నాయకులు తహశీల్దార్ పి.త్రినాధ రావు, ఎంపిడిఒ కె.సత్యనారాయణలను సోమవారం కోరారు. కోట్ల విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూసి, ఆ భూములను పేదలకు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల మండల కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు, కెవిపిఎస్ మండల అధ్యక్షులు విప్పర్తి శ్రీనివాస్, విశ్రాంత వ్యవసాయ శాఖ జెడి పెట్ల సూర్యనారాయణరాజు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు, స్థానికులు పలివెల అర్జునరావు, పువ్వల డేవిడ్ రాజు, శీలి రాజు, పలివెల రవి పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న ప్రజాసంఘాల నాయకులు

ఉత్తమ ఫలితాలు సాధించాలి

ప్రజాశక్తి - కాజులూరు

దాతలు అందించే స్టడీ మెటీరియల్‌ను వినియోగించుకుని 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని కుయ్యేరు జడ్‌పి హెచ్‌ఎం డిడి.ప్రశన్నకుమార్ సూచించారు. సోమవారం మండలంలోని కుయ్యేరు జడ్‌పి ఉన్నత పాఠశాల ఎస్‌ఎంసి ఛైర్మన్ గుర్రాల. శ్రీనివాస్ 10వ తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ ప్రచురించిన మోడల్ పేపర్ పుస్తకాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కుయ్యేరు గ్రామస్తులు నిమ్మన.రాజేష్, బండి.పండు, సిఆర్‌పి చంటిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

పంపిణీ చేసిన మెటీరియల్‌తో విద్యార్థులు

దుంప సాగుపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - పెద్దాపురం

కర్రపెండలం దుంప సాగులో ఆధునిక విధానాలపై ఉద్యానవన శాస్త్రవేత్తలు, అధికారులు రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. సోమవారం స్థానిక దుంప పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో ఏరువాక కేంద్రం లో అఖిలభారత సమన్వయ దుంప పంటల పరిశోధనా పథకం - షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళికలో భాగంగా రైతులకు కర్ర పెండలం దుంప సాగులో అవగాహన కల్పిం చారు. స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి, ప్రధాన శాస్త్రవేత్త ఎం.రామభద్రరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో ఉద్యాన పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ పి.సునీత, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.జానకి కర్ర పెండలం దుంప సాగులో ఆధునిక వ్యవసాయ పద్ధతులు, చీడ పీడల నివారణకు చేపట్టే యాజమాన్య విధానాలను వివరించారు. ఏరువాక ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎఎస్‌ఆర్.సీతారామశర్మ, డాక్టర్ ఐ.సుధీర్‌కుమార్, పెద్దాపురం ఉద్యాన శాఖ అధికారి ఎన్.సుజాత కర్ర పెండలం దుంప సాగులో అధిక దిగుబడులు ఇచ్చే రకాలైన శ్రీరక్ష, శ్రీస్వర్ణలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయకులు, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

దుంప సాగుపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త

ఉద్రిక్తతల నడుమ వైస్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా

ప్రజాశక్తి - తుని

తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక తీవ్ర ఉద్రిక్తతల నడుమ వాయిదా పడింది. సోమవారం ఉదయం 10 గంటలకు మున్సిపల్ ఛైర్మన్ ఏలూరు సుధారాణి కౌన్సిలర్లతో కలిపి మున్సిపాలిటీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. తుని మున్సిపాలిటీ పరిధిలో 30 మంది కౌన్సిలర్లూ వైసిపికి చెందిన వారే ఉన్నారు. వీరు లోనికి వెళ్తుండగా టిడిపి నాయకులు అక్కడికి చేరుకుని అడ్డుకున్నారు. వారి తీరుపై ఛైర్మన్ సుధారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైసిపి ఛైర్మన్, కౌన్సిలర్లు నినాదాలు చేశారు. ఇదే సమయంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు వైసిపికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో ఉద్రిక్తత నెలకొంది. దీంతో పోలీసులు కలుగజేసుకుని మున్సిపల్ కార్యాలయంలోకి రానివ్వకుండా గేట్లు మూసేశారు. 10 గంటల నుంచి 11 గంటల వరకు గేటుబయటే నిలబెట్టడంతో మున్సిపల్ ఛైర్మన్ సుధారాణి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అనంతరం గేట్లు తీశారు. తొలుత టిడిపి నాయకులను లోనికి అనుమతించారు. అనంతరం ఛైర్మన్, కౌన్సిలర్లు లోనికి వెళ్లారు. లోపల కూడా ఇరువురు నినాదాలను చేశారు. పోలీసుల జోక్యంతో పరిస్థితిని చక్కదిద్దారు. కాని ఎన్నికల అధికారులు మాత్రం రాలేదు. నోటీసు బోర్డులో ఎన్నికలు వాయిదా వేసినట్టు అధికారులు ప్రకటించారు.

మున్సిపల్ ఛైర్‌పర్సన్ వద్ద నినాదాలు చేస్తున్న టిడిపి నాయకులు

100 శాతం ఉత్తీర్ణతకు కృషి : డిఇఒ

ప్రజాశక్తి - సామర్లకోట

10వ తరగతి పరీక్షల్లో నూరు శాతం విద్యా ర్థులు ఉత్తమ మార్కు లతో ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని డిఇఒ పి.రమేష్ సూచించారు. సోమవారం పట్టణంలోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. 10వ తరగతి పాఠ్యాంశాల బోధన ఫలితాలు తీరుపై హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులతో సమీక్షించారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్ సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలాగా కృషి చేయాలన్నారు. ప్రతివారం సి, డి గ్రేడ్ విద్యార్థులను గుర్తించి వారి వారి తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి విద్యార్థులు మంచి మార్కులు సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే తెలుగు, ఇంగ్లీష్ చేతిరాత నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు. గణితంలో చతుర్విధ ప్రక్రియలైన కూడిక, తీసివేత, గుణకారం, భాగహారం అన్ని ప్రక్రియలను సాధించేలా చూడాలని ఆదేశించారు. మళ్లీ వారాంతంలో పాఠశాల తనిఖీల సమయానికి విద్యార్థుల్లో ప్రగతి, నైపుణ్యత పెంచాలన్నారు. ఈ పర్యటనలో ఎంఇఒలు వై.శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్య, పాఠశాలల హెచ్‌ఎంలు ప్రసూన, తాండ్ర శ్యాంసుందర్ పాల్గొన్నారు.

విద్యార్థితో మాట్లాడుతున్న డిఇఒ రమేష్

ముద్రగడ నివాసంపై దాడికి ఖండన

ప్రజాశక్తి - రౌతులపూడి, ఏలేశ్వరం, ప్రత్తిపాడు

మాజీ మంత్రి, వైసిపి నాయకుడు ముద్రగడ పద్మనాభం నివాసంపై ఆది వారం జరిగిన దాడిని వైసిపి నాయకులు ఖండించారు. సోమవారం రౌతులపూడిలో వైసిపి నాయకులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి నాయకులకే రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయిందన్నారు. ఇటువంటి దాడులు పునరావృతం అయితే సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి తిరుమల రాయలు, వైసిపి నాయకులు వాసిరెడ్డి జమీల్, వాసిరెడ్డి భాస్కర్‌బాబు, అంకంరెడ్డి సతీష్‌కుమార్, చింతకాయలు వీర వెంకట సత్యనారాయణ, పలువురు సర్పంచులు పాల్గొన్నారు. ఏలేశ్వరంలో వైసిపి నాయకుడు బదిరెడ్డి గోవింద్ నివాసంలో జరిగిన సమావేశంలో వైసిపి నాయకులు ముద్రగడ నివాసంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు బదిరెడ్డి గోవింద్ బాబు, సుంకర రాంబాబు, ఎంపిటిసి సభ్యులు ఇజనగిరి ప్రసాద్, నాయకులు జువ్వెన వీర్రాజు, పైల విజయ్, సిరిపురపు రాజేష్, గోళ్ళ నాగేశ్వరరావు, గొల్లపల్లి కాశీ విశ్వనాథ్, వాగు బలరాం పాల్గొన్నారు. అలాగే కిర్లంపూడిలోని ముద్రగడ ఇంటిపై జరిగిన దాడిని వైసిపి నాయకులు తీవ్రంగా ఖండించారు. వైసిపి నాయకులు యనమల కృష్ణుడు, దవులూరి దొరబాబు, ఆకుల వీర్రాజు, పిల్లి సూర్యప్రకాష్ తదితరులు ముద్రగడను పరామర్శించి సంఘీభావం తెలిపారు. దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.

ముద్రగడను పరామర్శిస్తున్న కృష్ణుడు, వీర్రాజు

దాతల సాయంతో అన్నదానం

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేటలో అన్న క్యాంటీన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసే వరకూ దాతల సాయంతో అన్నదానం కార్యక్రమాన్ని కొనసాగిస్తామని టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కుమార్ అన్నారు. సోమవారం మెయిన్‌రోడ్‌లో ఎన్‌టిఆర్ స్మారక మందిరం వద్ద దాతల సాయంతో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా స్థానిక ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో దాతల సాయంతో అన్న క్యాంటీన్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వారం మండలంలోని జె.కొత్తూరు గ్రామానికి చెందిన గొంతున సాయికృష్ణ ఆర్థిక సాయంతో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, చల్లా రామ్మూర్తి, బుర్రి సత్తిబాబు, దేవరపల్లి మూర్తి, భూపాలపట్నం ప్రసాద్, దాపర్తి సీతారామయ్య, బద్ది సురేష్, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న జ్యోతుల నవీన్

2 నెలల్లో డ్రెయినేజీ సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి - కాజులూరు

రాబోయే 2 నెలల్లో డ్రెయినేజీ సమస్యకు పరిష్కారం చూపుతానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హామీ ఇచ్చారు. సోమవారం మండలంలోని కుయ్యేరు గ్రామానికి చెందిన పలువురు కూటమి నాయకులు మంత్రిని కలిశారు. ఈ సందర్భగా కూటమి నాయకులు మాట్లాడుతూ తమ గ్రామంలో అనేక సంవత్సరాలుగా డ్రెయినేజీ సదుపాయం లేక ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. వర్షాకాలంలో గ్రామంలో పడిన వర్షపు నీరు బయటకు పోయేందుకు అవకాశం లేకుండా ఉందన్నారు. దీంతో ఎక్కడ నీరు అక్కడే నిలిచిపోవడంతో దోమలు, ఈగలు పెరిగిపోవడంతో ప్రజలు రోగాల భారిన పడుతున్నారని ఆయనకు వివరించారు. కావున తమ గ్రామంలో నెలకున్న డ్రెయినేజీ సమస్యను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని నాయకులు నందికొల్ల అన్నవరం, కోల స్వామినాయుడు, పోలిశెట్టి రాజు, గ్రామస్తులు కోరారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ 2 నెలల్లో కుయ్యేరు గ్రామంలో నెలకున్న డ్రెయినేజీ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

మంత్రికి వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు, నాయకులు

7న సామూహిక ఎలుకల నిర్మూలన

ప్రజాశక్తి - పిఠాపురం

నియోజకవర్గంలోని పిఠాపురం, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలాల్లో ఈనెల 7వ తేదీన సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం చేపడుతున్నట్లు వ్యవసాయ శాఖ ఎడిఎ పి.స్వాతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజవర్గంలో రబీ 2024-25 సీజన్‌కు సంబంధించి 17482 హెక్టార్ల పరిధిలో వరి సాగు జరిగిందని, ప్రస్తుతం వరి పంట పిలకలు వేసే దశలో ఉందన్నారు. సామూహిక ఎలుకల నిర్మూలనా కార్యక్రమంలో భాగంగా 3 మండలాల్లోని అన్ని గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలకు వరి నూకలు, నూనె తీసుకుని వస్తే వ్యవసాయ శాఖ ద్వారా ఉచితంగా సరఫరా చేసే బ్రోమోడయోలోన్‌తో ఎర మందు కలిపి ఇవ్వడమే కాక మందు పెట్టు విధానాన్ని తెలియజేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు.

కార్టూ'నిజం'



నేత హత్యకు సుపారీ
గ్యాంగ్‌కు 10 లక్షలకు పైగా ఇచ్చిన నేతలు
డెడ్‌బాడీ డోర్ డెలివరీ

ప్రతిభా పురస్కార గ్రహీతకు సత్కారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

విశ్వజన కళామండలి రాష్ట్ర మహిళా సభ్యురాలు, తెలుగు కీర్తి జాతీయ ప్రతిభ పురస్కార గ్రహీత మెండి కమలను ఘనంగా సత్కరించారు. అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ, శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఆమె ఇటీవల జాతీయ ప్రతిభ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం ప్రజా సంఘాల భవనంలో విశ్వజన కళామండలి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కళామండలి రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల సురేష్‌కుమార్ అధ్యక్షతన కమలకు సత్కారం చేశారు. విశ్వజన కళామండలి రాష్ట్ర అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు, బూస్యం సత్యనారాయణ, ప్రజా సంఘాల నాయకులు టేకుమూడి ఈశ్వరరావు, జక్కల ప్రసాద్‌బాబు, అత్తిలి బాబురావు, కళామండలి జిల్లా అధ్యక్షులు గడ్డం సురేష్ మాట్లాడారు. సమాజ సేవలో ఆమె చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. అనాథ చిన్నారులను దత్తత తీసుకుని ముమ్మిడివరం నగర పంచాయతీ మల్లాయిపాలెంలో సేవలందిస్తున్నారని అన్నారు. సమాజానికి ఉత్తమ సేవలు అందిస్తున్న ఆమె జాతీయ స్థాయిలో ప్రతిభ పురస్కారం అందుకోవడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ఎలమంచిలి బాలరాజు, ఉంగరాల వెంకటేశ్వరరావు, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు, కెవిపిఎస్ అధ్యక్షులు విప్పర్తి శ్రీనివాస్, విఒఎల సంఘం నాయకులు కమిడి ఈశ్వరిబాయి తదితరులు పాల్గొన్నారు.



కమలను సత్కరిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందిస్తున్న ముదునూరి

పేద కుటుంబానికి 'ముదునూరి' చేయూత

ప్రజాశక్తి - శంఖవరం

ఆపదలో ఉన్న పేద కుటుంబానికి వైసిపి నాయకుడు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు చేయూతను అందించారు. మండలంలోని అన్నవరం గ్రామానికి చెందిన పలివెల ఈశ్వరరావు మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు. సోమవారం అతని కుటుంబాన్ని ముదునూరి పరామర్శించారు. రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. అలాగే వైసిపికి చెందిన ఎంపిటిసి సభ్యులు దరాల సతీష్ సోదరుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని ముదునూరి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొబ్బిలి వెంకన్నబాబు, వార్డ్ సభ్యులు కొల్లు చిన్న, పలివెల కొండలరావు, వైసిపి నాయకుడు కొండపల్లి అప్పారావు పాల్గొన్నారు

సాంస్కృతిక ఉద్యమాన్ని జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 7న హైదరబాద్‌లో జరిగే సాంస్కృతిక ఉద్యమం 'వేల గొంతులు-లక్షల డప్పులు' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు అనంతరపు రాజు కోరారు. సోమవారం మండలంలోని లింగంపర్తి గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్గీకరణ అంశాన్ని ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

గడ్డి మందు తాగిన మహిళ మృతి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

వరకట్న వేధింపులు భరించలేక గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళ ఆదివారం ఆమె ఆరోగ్యం విషమించి మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని దుర్గాడ గ్రామానికి చెందిన శివకోటి బేబీరాణి(34) భర్త రాజు, అత్త ధనలక్ష్మి, మరిది శ్రీను అదనపు కట్నం తెమ్మని ఆమెను శారీరకంగా, మానసికంగా వేధించేవారు. దీంతో ఆమె గత నెల 20వ తేదీన ఇంటి వద్ద గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను తల్లిదండ్రులు పిఠాపురం ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక వైద్యం అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. నాటి నుంచి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె ఆరోగ్యం ఆదివారం అర్ధరాత్రి విషమించడంతో మృతి చెందింది. మృతురాలి తల్లి రమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

కోడిపందాల శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని ఉలిమేశ్వరం గ్రామ శివారులో కోడిపందాల శిబిరంపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. వీరి నుంచి రెండు కోళ్ళు, రూ.510 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పురుగు మందు తాగి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

వివాహిత అదృశ్యం కేసులో పోలీసులు ఇబ్బందులు గురి చేయడంతో ఒక వ్యక్తి పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలివి. మండలంలోని గేదెల్లంకకు చెందిన నిమ్మన శివ నాగ కృష్ణ (32) భార్య సాయి రేవతి, తల్లిదండ్రులు వెంకటరమణ శేషగిరిరావుతో కలిసి హైదరాబాద్ ఎల్‌బి.నగర్‌లో జ్యూస్ షాప్ పెట్టుకుని జీవనం సాగిస్తున్నాడు. అక్కడ ఒక వివాహిత అదృశ్యం కావడం వెనుక శివనాగకృష్ణ ప్రమేయం ఉందని పోలీసులు వేధించడంతో మనస్తాపం చెందాడు. శివనాగకృష్ణ శనివారం హైదరాబాదు నుండి స్వగ్రామం వచ్చి పురుగ మందు తాగి అపస్మారక స్థితికి వెళ్లిపోయాడ్ను. గుర్తించిన బంధువులు హుటాహుటిన కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించి సోమవారం మృతి చెందాడు. స్థానికుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ డి.జ్వాలాసాగర్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని ఉండూరులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ద్రాక్షరామ ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు. సోమవారం తమకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు గ్రామంలోని అందే చక్రధర్ రావు వద్ద నుంచి 38 మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

శానిటేషన్‌పై శ్రద్ధ పెట్టాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

గ్రామాల్లో శానిటేషన్‌పై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఇఒపిఆర్‌డి కె.ఆంజనేయశర్మ సూచించారు. సోమవారం మండలంలోని పసలపూడి సూర్యారావుపాలెం, సత్యవాడ తదితర గ్రామాల్లో మండల పారిశుధ్య సమన్వయకర్త ప్రకాష్‌తో కలిసి ఆయన పర్యటించారు. గ్రామాల్లో ఎక్కడా చెత్త కుప్పలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. డ్రెయినేజీలను శుభ్రపరచి, వచ్చిన సిల్ట్‌ను తొలగించాలన్నారు. ఆయా ప్రాంతాలలో బ్లీచింగ్ చల్లాలన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కేంద్రాల్లో వర్మి కంపోస్ట్ తయారీపై జిల్లా అధికారుల సూచనలు పాటించాలన్నారు. సర్పంచ్‌ల సహకారంతో కార్య దర్శులు ప్రతి గ్రామాన్ని ఒడిఎఫ్, స్వచ్ఛత గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. వారి వెంట ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

పలువురికి తుమ్మలపల్లి పరామర్శ

ప్రజాశక్తి- గోకవరం

మండలంలో పలువురుని జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్ సోమవారం పరామర్శించారు. తిరుమలయపాలెం గ్రామానికి చెందిన వల్లేపల్లి రమ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాల పాలై ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నారు. వారిని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన ఉల్లి మణికంఠ మృతి చెందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట ఎంపిటిసి సభ్యులు సిహెచ్.చక్రరావు, జనపరెడ్డి భాను, జల్లూరి భాను, పిడుగు మణికంఠ, గంటా తేజ, మాదారపు వీరబాబు, రాజనాల శ్రీను, సూరపరెడ్డి నరేష్, శంక వీరబాబు ఉన్నారు.

కలెక్టర్‌ను కలిసిన జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్

జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించిన విడిజి.మురళి కలెక్టర్ పి.ప్రశాంతిని సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆమెకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజినీరింగ్ డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటిఐ చదివిన వారికి నాస్కమ్ ఆధ్వర్యంలో 'ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ఏసెండ్' ప్రోగ్రాంపై శిక్షణ ఇస్తామన్నారు. ఈ శిక్షణలో 30 గంటలు ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ఫండమెంటల్స్‌పై, 70 గంటలు ఎఐ రెడీ కోర్స్‌పై శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణ అనంతరం ధృవీకరణ పత్రం కూడా అందిస్తామన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు https: naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో 6వతేదీ లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 9988853335, 8712655686, 879 0118349, 8790117279 నెంబర్లను సంప్రదిం చాలన్నారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న 'యనమల'

ప్రజాశక్తి - తుని

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి దాడిశెట్టి రాజా

నియోజకవర్గంలో ప్రజాస్వామ్యాన్ని ఎంఎల్‌సి యనమల రామకృష్ణుడు ఖూనీ చేస్తున్నారనిమాజీ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. సోమవారం ఎస్.అన్నవరంలోని వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తుని మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ ఎన్నికల ప్రక్రియలో టిడిపి గుండాలతోనూ, రౌడీలతోనూ మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఏలూరు సుధారాణిని, కౌన్సిలర్లను అడ్డుకోవడం దారుణమన్నారు. మునిసిపా లిటీలో టిడిపికి ఒక్క కౌన్సిలర్ కూడా లేరని, అయినా మున్సిపాలిటీ ఎన్నికల కార్యాల యంలోకి టిడిపి వారు చొరబడి కౌన్సిలర్లను భయభ్రాంతులకు గురి చేయడం ప్రజాస్వా మ్యాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు. వేదికల మీద నీతులు మాట్లాడే యనమల రామకృష్ణుడు వాటిని అమలు చేయడంలో చిత్తశుద్ధి ఉండదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ఎనిమిది నెలలు గడుస్తున్నా తుని నియోజకవర్గాన్ని ఏమీ అభివృద్ధి పరచలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను తామే చేసినట్లు ప్రజలను నమ్మించేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు పోతల లక్ష్మణ్, సోడిశెట్టి సత్య నాగేశ్వరరావు, బోడపాటి సతీష్, ఏలూరు బాలు, షేక్ ఖాజా, లకుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపికి ప్రతిఘటన తప్పదు

ప్రజాశక్తి - తుని

మాట్లాడుతున్న మాజీ ఛైర్మన్ సత్యనారాయణ

మాజీ మంత్రి దాడిశెట్టి రాజా క్యాంప్ రాజకీయాలు మానుకోకపోతే ప్రతిఘటన తప్పదని తుని మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్ ఇనుగంటి సత్యనారాయణ హెచ్చరించారు. సోమవారం తుని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తుని మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ ఎన్నిక ప్రకటన చేసిన దగ్గర నుంచి క్యాంప్ రాజకీయాలు చేస్తున్నారని, కౌన్సిలర్లకు మీరే భద్రత కల్పించాలని తనను కోరడం జరిగిందని అన్నారు. కౌన్సిలర్లు అందరూ వైస్ ఛైర్మన్ ఎన్నికల్లో స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు మున్సిపాలిటీ కమిషనర్ పోలీస్ సిబ్బందిని ఏర్పాటుచేసి ఎన్నికల నిర్వహ ణకు సిద్ధపడగా మాజీ మంత్రి రాజా అనుసరులు వచ్చి గందరగోళం సృష్టిం చారని అన్నారు. మాజీ మంత్రి రౌడీలు, గుండాలు గందరగోళం సృష్టిస్తుంటే అధికా రులు తాత్కాలికంగా ఎన్నికలను వాయిదా వేయడం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం చేసిన పనులను కొనసా గించి ప్రజలకు మేలు చేయడం ప్రజాస్వా మ్యంలో సహజమని అన్నారు. యనమల రామకష్ణుడిని విమర్శించే నైతిక హక్కు రాజాకు లేదన్నారు. ఈ సమావేశంలో మోత్కూరు వెంకటేష్, అప్పన్న, బోడపాటి అప్పారావు, లంక సునీల్, శాఖ సుబ్బారావు, టిడిపి మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

యానాం వార్తలు

గోపాల్‌నగర్‌లో చెట్లను తొలగిస్తున్న సిబ్బంది

పైపులైన్ కోసం చెట్లు నరికివేత

ప్రజాశక్తి - యానాం

యానాం గోపాల్ నగర్‌లో ప్రజా పనులశాఖ ద్వారా మంచినీటి పైప్ లైన్ నిర్మాణం చేపట్టారు. యానాం-ద్రాక్షారామ రోడ్డు నుంచి గోపాల్ నగర్ ప్రధాన రహదారిలో పైప్‌లైన్ ఏర్పాటు నిమిత్తం రోడ్డు ప్రక్కన అధికారులు మార్కింగ్ వేసి పనులు చేపట్టారు. అయితే గోపాల్ నగర్ రోడ్డు పొడవునా పలు రకాల చెట్లు ఉన్నాయి. ఈ చెట్లు అన్ని మార్కింగ్‌లోకి రావడంతో రెండు రోజులుగా చెట్లను నరికి వేస్తున్నారు. చెట్లు నరికివేతపై పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డులో అసలు చెట్లు లేకుండా పోతున్నాయని, తిరిగి ఈ రోడ్లో చెట్లు పెంచే బాధ్యత ఎవరు తీసుకుంటారని ప్రశ్నిస్తున్నారు.

ఘనంగా పంచమి వేడుక

ప్రజాశక్తి - యానాం

యానాం గోపాల్ నగర్‌లోని సరస్వతి దేవి ఆలయంలో సోమవారం పంచమి వేడుక ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. చిన్న పిల్లలచే అక్షరాభ్యాసం చేయించారు.

పెద్దాపురం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పెద్దాపురం

పతకాలతో యోగేశ్వర్

ఫిబ్రవరి 1, 2 తేదీల్లో విశాఖపట్నం పోర్ట్ స్టేడియంలో జరిగిన 8వ అంతర్జాతీయ కరాటే పోటీలో పెద్దాపురం విద్యార్థులు విశేష ప్రతిభతో బహుమతులు గెలుచుకున్నారు. అండర్-14, అండర్-15 బాలుర విభాగంలో తెప్పల నాగేశ్వర్ కుంతి పోటీలో రజిత, కుమితి పోటీలో కాంస్య పతకాలను గెలుచుకున్నాడు. అలాగే అండర్- 12 బాలికల విభాగంలో యాసలపు సూర్యకళ కాటా, కుంతీ విభాగాల్లో కాంస్య పతకాలను గెలుచుకోగా, అండర్- 11 బాలుర విభాగంలో పి.లోకేష్ కుంతీ పోటీలో కాంస్య పతకాలు గెలుచుకున్నాడు. ఈ సందర్భంగా చిల్డ్రన్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు బుద్ధా శ్రీనివాస్, అధ్యక్ష, కార్యదర్శులు కూనిరెడ్డి అరుణ, రొంగల అరుణ్ కుమార్ విజేతలను అభినందించారు.

విఓఎల సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండల విఒఎల సంఘం నూతన కార్యవర్గం ఎన్నికైంది. సోమవారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు టేకుమూడి ఈశ్వరరావు మాట్లాడారు. స్వయం సహాయక సంఘాలను నడిపించే యానిమేటర్ల సమస్యలను సంఘటితంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా కూరాటి రత్నకుమారి, చెక్కా లక్ష్మి, ఉపాధ్యక్షులుగా కొప్పుల శారద, జాయింట్ సెక్రటరీగా కర్రి కామేశ్వరి, కోశాధికారిగా దడాల గోవిందమ్మలతో పాటు సభ్యులుగా వినకోటి లోవలక్ష్మి, గుబ్బల శ్రీలక్ష్మి, దడాల విజయలక్ష్మి, పమ్మి సూర్య చంద్ర కుమారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం ప్రతినిధులు గోవిందమ్మ, ఈశ్వరీబాయి తెలిపారు.

ఘనంగా వసంత పంచమి ఉత్సవాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

సామర్లకోట భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం వసంత పంచమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, కుడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఇఒ బళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో విశేష పూజలు, హోమాలను నిర్వహించారు. మాజీ ఎంపిపి కొండపల్లి కృష్ణమూర్తి దంపతులు విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ పూజల్లో ఆలయ ట్రస్ట్ బోర్డు మాజీ ఛైర్మన్ కంటే జగదీష్‌మోహన్, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ యార్లగడ్డ రవిచంద్రప్రసాద్, కూటమి నాయకులు అడబాల కుమారస్వామి, విత్తనాల వెంకటరమణ, వల్లూరి దొరబాబు, బలుసు వాసు, పడాల వీరబాబు, తాతపూడి వంశి పాల్గొన్నారు. **శంఖవరం** కత్తిపూడి శ్రీనిధి పాఠశాలలో ఘనంగా పంచమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు వారి తల్లీదండ్రులు పాల్గొన్నారు. స్కూలు యాజమాన్యం వారికి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. **గండేపల్లి** సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటి ప్రాంగణంలో 'వసంత పంచమి' కార్యక్రమం జరిగింది. ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, లక్ష్మీ రాజ్యం దంపతుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీరామ్‌శర్మ, ప్రసాద్‌శర్మలు పూజలు చేశారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. విద్యార్థులకు లక్ష్మీరాజ్యం పలక, బలపాలు, పుస్తకాలు, పెన్నులు, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ డాక్టర్ ఎన్.సతీష్‌రెడ్డి, ఆదిత్య ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్

ఇన్సూరెన్స్ పథకాలపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో కార్మిక శాఖ అధికారి వైఆర్‌జి.కుమార్ ఆధ్వర్యంలో సోమవారం లేబర్ ఇన్సూరెన్స్ రిజిస్ట్రేషన్ నిర్వహించారు. ప్రయివేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తాడిశెట్టి గంగ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో సిఐటియు జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్ మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులకు అన్ని విధాల సంక్షేమ పథకాలు అమలు చేసే సంక్షేమ బోర్డు పునరు ద్ధరణ కోసం అందరూ కృషి చేయాలన్నారు. బోర్డు పునరుద్ధరణ కోసం ప్రభుత్వం ఆలోచనలో ఉన్నందున, భవన నిర్మాణ రంగంలోని అన్ని విభాగాల కార్మికులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం ద్వారా సంక్షేమ బోర్డు సాధ్యమవుతుందన్నారు. ఇన్సూరెన్స్ పథకాలు ఆచరణలో సత్ఫలితాలు ఇవ్వటం లేదన్నారు. ఈ సమావేశంలో అడ్డతీగల కార్మిక శాఖ కార్యా లయం జూనియర్ అసిస్టెంట్ యువిఎం. వంశీ కృష్ణ, పెద్దాపురం కార్యాలయ ఎంఎల్ఒ పి.రఘు బాబు, ఇండియన్ పోస్టల్ బ్యాంక్ ప్రతినిధి ఎన్.బాలాజీరాజు, భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు గడిగట్ల సత్తిబాబు, సిఐటియు నాయకులు నీలపాల సూరిబాబు, పాసిల వెంకటరమణ, బుడతా సుధాకర్, కందిరెళ్ళ దుర్గ, జోకా సూర్యనారాయణ పాల్గొన్నారు.

స్వతంత్ర ఎంఎల్‌సి అభ్యర్థిగా సుందర్ పోటీ

ప్రజాశక్తి - కాకినాడ

ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా జివి.సుందర్ పోటీ చేయనున్నట్లు మాజీ ఎంపి జివి.హర్షకుమార్ తెలిపారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత, గత ప్రభుత్వాలు ప్రజలను మోసం చేసే హామీలు ఇచ్చాయన్నారు. అందుకే తన కుమారుడు జివి.సుందర్‌ను ఎంఎల్‌సి అభ్యర్థిగా స్వతంత్రంగా పోటీలో నిలిపినట్లు చెప్పారు. జివి.సుందర్ మాట్లాడుతూ తన ముందు పని చేసిన వారి గురించి తెలుసుకున్నానని, వారు ఉద్యోగ సమస్యలపైనే మాట్లాడారే తప్పా పట్టభద్రుల గురించి ప్రస్తావించలేదన్నారు. తాను సొంతంగా పట్టభద్రులకు ఉపయోగపడే మేనిఫెస్టోను తయారు చేసుకున్నానని తెలిపారు. అనంతరం మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సమావేశంలో ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు తాళ్లూరు రాజు, నాయకులు బొజ్జా ఐశ్వర్య, నేతల హరిబాబు, కాశీ లక్ష్మణ్‌స్వామి పాల్గొన్నారు.

సమితి యూనిట్ సభ్యులకు అభినందన

ప్రజాశక్తి - పెద్దాపురం

యూనియన్ నాయకులను సత్కరిస్తున్న ఎంపిడిఒ శ్రీలలిత

ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పెద్దాపురం సమితి కమిటీ సభ్యులుగా ఎంపికైన వారిని ఎంపిడిఒ శ్రీలలిత అభినందించారు. కాకినాడలో జరిగిన ఎపిజిఎ అసోసియేషన్ సమావేశంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ ఎస్.మహేష్‌బాబు వైస్ ప్రెసిడెంట్‌గా, పులిమేరు, జి.రాగంపేట వెల్ఫేర్ అసిస్టెంట్లు ఎస్.సంజయ్‌కుమార్, కె.వీరబాబు సహాయ కార్యదర్శులుగా ఎంపికయ్యారు. వీరిని సోమవారం ఎంపిడిఒ శ్రీలలిత, ఇఒపిఆర్‌డి రమణ, కార్యాలయం ఎఒ సత్యనారాయణమూర్తి, సిబ్బంది అభినందించారు.

పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

ప్రజ్ఞా వికాసం పరీక్షలు

ప్రజాశక్తి - పెద్దాపురం

యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ సంయుక్త ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రజ్ఞా వికాస్ పరీక్షలు సోమవారం పట్టణ, మండల పరిధిలోని రెండు స్కూల్స్‌లో జరిగాయి. ఈ రెండు పాఠశాలల్లో 57 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు గోపాలకృష్ణ తెలిపారు. ఈ పరీక్షలను యుటిఎఫ్ మండల అధ్యక్షులు బేబీరత్నం పర్యవేక్షించారు.

గ్రామాలను మోడల్‌గా తీర్చిదిద్దేలా కృషి

ప్రజాశక్తి - గండేపల్లి

సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ

గ్రామాలను మోడల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఎంపిడిఒ నాతి బుజ్జి అన్నారు. సోమవారం మండలంలోని మల్లేపల్లి గ్రామంలో చెత్త నుంచి సంపద కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం మెరుగు పరచి, అన్ని గ్రామాలను మోడల్ గ్రామాలుగా అభివృద్ధి చేయాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి, వర్మి కంపోస్ట్ తయారు చేసే విధంగా ఈ కేంద్రాలు ఉండాలని అన్నారు. కంపోస్టును ప్రతి గురువారం అమ్మకం చేసేలా ఉండాలని, ప్రజలకు షెడ్ల నిర్వహణపై అవగాహన కల్పించాలన్నారు. ఈ పర్యటనలో ఇఒపిఆర్‌డి చంద్రశేఖర్, సెక్రెటరీ ఫణీంద్రకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

సిరివాడలో పిచ్చికుక్క స్వైర విహారం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని సిరివాడ గ్రామంలో సోమవారం పిచ్చికుక్క స్వైర విహారం చేసి సుమారు పదిమందిపై దాడి చేసింది. దీంతో ప్రజలు పరుగులు తీశారు. పిచ్చి కుక్కను చంపడానికి గ్రామస్తులు కర్రలతో ప్రయత్నించారు. పిచ్చి కుక్క దాడిలో నాగులపల్లి రామారావు, వినుకొండ కృష్ణమూర్తి, బి.మణికంఠ, కె.రామారావు, గోపు ఆదిలక్ష్మి, చోడాబత్తుల వైష్ణవిలతోపాటు, గ్రామంలో బంధువులు ఇంటికి వచ్చిన నలుగురు గాయాలపాలయ్యారు. గాయపడిన వారిని స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితులకు యాంటీ రాబిస్ వ్యాక్సిన్ వేశారు. గ్రామంలో కుక్కల నివారణకు చర్యలు చేపట్టాలని అధికారులకు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

క్రమశిక్షణతో మెలగాలి

ప్రజాశక్తి - జగ్గంపేట

ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలగాలని సిఐ శ్రీనివాస్ కోరారు. సోమవారం జగ్గంపేటలోని పద్మనాభ నగర్, శ్రీరామ్ నగర్ కాలనీలలో యువతకి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరు గంజాయి లాంటి మత్తు పదార్థాలు జోలికి వెళ్ళకూడదని, చెడు వ్యసనాలకు బానిస కాకూడదని అన్నారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు అలవాటు పడితే జీవితాలు నాశనం అవుతాయని అన్నారు. మీపై ఆధారపడిన కుటుంబాలు విచ్ఛిన్నం అవుతాయని అన్నారు. డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదం గురించి ఆయన వివరించారు. అలాగే సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గుర్తు తెలియని నెంబర్ల నుంచి ఫోన్లు చేసి ఒటిపి నెంబర్లు చెప్పాలంటూ మోసాలకు పాల్పడుతున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రఘునాథరావు, ప్రజలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న 'హరివిల్లు'

ప్రజాశక్తి - పెద్దాపురం

విద్యార్థులు రూపొందిస్తున్న నమూనాలు

స్థానిక శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్లో సోమవారం నిర్వహించిన హరివిల్లు కార్యక్రమం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సిహెచ్.విజయ్‌ప్రకాష్ మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహి స్తున్నామన్నారు. ఈ ఏడాది నూతనంగా కాలుష్యం అనే అంశంతో ఈ కార్య క్రమాన్ని రూపొందించామన్నారు. రోజు రోజుకు కాలుష్యం పెరిగిపోయి మానవ మనుగటకు ప్రమాదంగా మారినందున కాలుష్య నివారణ కోసం అందరిలో ఆలోచన రేకెత్తించేందుకు ఈ కార్యక్రమం రూపొందించామన్నారు. ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ విద్యార్థులు, చిత్రకళ ఉపాధ్యాయులు సహకారంతో గత కొన్ని నెలలుగా కాలుష్యానికి సంబంధించిన ఎన్నో చిత్రకళ నమూనాలను తయారు చేయడం జరిగిందన్నారు. ఈ కళాఖండాలన్నింటినీ ఈనెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు అందరూ తిలకించేందుకు ప్రదర్శిస్తామన్నారు.

రామ కోవెల ప్రారంభం

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని చేబ్రోలు గ్రామంలో నిర్మించిన సీరం వారి రామకోవెలను భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్, మాజీ ఎంపి వంగా గీత సోమవారం ప్రారంభించారు. అనంతరం రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి ఉలవకాయల నాగరాజు, బిసివై పార్టీ పిఠాపురం నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ శీరం శ్రీను, స్థానికులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కాకినాడ 2వ అదనపు సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు.
I.A. 619 Of 2024 in A.S. 6 Of 2023

Between:
గిడ్డి రాజ బాబు ...పిటీషనర్/అప్పిలెంట్
మరియు
కుసుమ జగదీష్ బాబు & 12 అదర్స్ ...ప్రతివాదులు/రెస్పాండెంట్లు

To: 12వ రెస్పాండెంట్/12వ ప్రతివాది: నల్లమిల్లి లత D/o.లేటు పులగం సత్యనారాయణ రెడ్డి D.No.6-15, కొంకుదురు విలేజ్, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా.

పై నెంబరు కేసులో (అప్పీలులో) లేటు పులగం సత్యనారాయణ రెడ్డి గారి వారసులు అయిన మీకు కోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసినప్పటికి మీరు తీసుకుని యుండలేదు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.28-2-2025వ** తేదీ నాటికి వాయిదా వేసియున్నారు. ఆ రోజున **ఉదయం గం.10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని మీ ప్లీడరు గారి ద్వారా గాని, హాజరయ్యి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవచ్చును. లేని యెడల పిటషన్ను మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం)

G.V.కృష్ణప్రకాష్,
డో.నెం. 1-22-14, ప్రకాష్ నిలయం, ప్రకాష్ స్ట్రీట్, శ్రీరామ్ నగర్, కాకినాడ-533003.
సెల్: 98481 62554

ప్రకటన

మహారాజశ్రీ తణుకు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ వారి కోర్టులో
O.S.No.433/2023

వాది... స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సజ్జాపురం
represented by its Branch Manager
ప్రతివాది... విట్టా శేష సాయి ప్రశాంతి

To:
Vitta Sesha Sai Prashanti,
W/o. Sudhakar, Door No. 9-14-85/1,
Palla vari street, Near LIC Office,
Kovvur - 534350

ఇందు మూలముగా ప్రతివాదికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు గ్రంధములో మహారాజశ్రీ కోర్టువారి ద్వారా సమను పంపిననూ తీసుకొనక మీరు కాలయాపన చేయుచున్నందున మహారాజశ్రీ కోర్టు వారు ప్రతివాదికి సమనులు అమలు నిమిత్తం పేపరు ప్రకటన ఆర్డరు వేసియున్నారు. కావున ఈ పేపరు ప్రకటన తేదీ నుండి 30 రోజులలోగా పైన తెలిపిన కోర్టు వారి యెదుట స్వయముగా గానీ, అడ్వకేటు వారి ద్వారా గానీ హాజరై తమ అభ్యంతరములు తెలియజేసుకొనవలెను. లేని యెడల పై నెంబరు దావా మీ పరోక్షమందు తీర్మానింపబడునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

K.V.N. Kama Sastri
K. Ravindra
Tanuku Advocates,
Date: 03-02-2025 Tanuku - 534211

మహారాజశ్రీ పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A. 37/2024 in E.P. 54/2023 in O.S. 161/2021

Between:
వాసంశెట్టి బాబూరావు ***...DHr/ Plaintiff***
AND
వాసంశెట్టి మహాలక్ష్మి @ తాతారావు
మరియు ఇతరులు ***...JDR's/ Defendants***

To:
JDR No-2: వాసంశెట్టి సూరిబాబు, S/o. అప్పారావు, 45 సం॥లు, వ్యవసాయం, హిందు
శాశ్వత చిరునామా: నక్కుళ్ళమ్మ గుడి వీధి, చర్చ్ సెంటర్, నవకంద్రవాడ విలేజ్, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా.
తాత్కాలికమైన చిరునామా: భారతి మెస్ వారి వీధి, గ్రామ సచివాలయం నెం. 1, దుర్గమ్మ గుడి సెంటర్, వలసపాకలు జంక్షన్, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా.

పై నంబరు E.A. లో 2వ JDR అయిన వాసంశెట్టి సూరిబాబు అనే మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సదరు E.A. 37/2024 లో ఎన్నిసార్లు నోటీసులు పంపించినా సదరు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఉత్తర్వులు ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, మీరు **ది. 28-2-2025వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలు ఏమైన ఉన్నచో తెలియజేయవలసిందిగా ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది. మీరు అలా హాజరు కానిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయుచున్నాను.

//By Order of the Hon'ble Prl. Junior Civil Judge Court, Pithapuram//

G.SURYAPRAKASH RAO, Advocate
Pithapuram, Cell: 70128 42337

మహారాజశ్రీ పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 54/2023 in O.S. 161/2021

Between:
వాసంశెట్టి బాబూరావు ***...DHr/ Plaintiff***
AND
వాసంశెట్టి మహాలక్ష్మి @ తాతారావు
మరియు ఇతరులు ***...JDR's/ Defendants***

To:
JDR No-2: వాసంశెట్టి సూరిబాబు, S/o. అప్పారావు, 45 సం॥లు, వ్యవసాయం, హిందు
శాశ్వత చిరునామా: నక్కుళ్ళమ్మ గుడి వీధి, చర్చ్ సెంటర్, నవకంద్రవాడ విలేజ్, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా.
తాత్కాలికమైన చిరునామా: భారతి మెస్ వారి వీధి, గ్రామ సచివాలయం నెం. 1, దుర్గమ్మ గుడి సెంటర్, వలసపాకలు జంక్షన్, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా.

పై నంబరు E.P. లో 2వ JDR అయిన వాసంశెట్టి సూరిబాబు అనే మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సదరు E.P. 54/2023 లో ఎన్నిసార్లు నోటీసులు పంపించినా సదరు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఉత్తర్వులు ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, మీరు **ది. 28-2-2025వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలు ఏమైన ఉన్నచో తెలియజేయవలసిందిగా ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది. మీరు అలా హాజరు కానిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయుచున్నాను.

//By Order of the Hon'ble Prl. Junior Civil Judge Court, Pithapuram//

G.SURYAPRAKASH RAO, Advocate
Pithapuram, Cell: 70128 42337

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, రామచంద్రపురం
ఐ.పి. నెం. 5/2019

బిట్వీన్:
రెడ్డి రాంబాబు ***-పిటీషనరు***
మరియు
1. వైట్ల వెంకన్నబాబు, S/o. సత్యం, ఫీల్డ్ అసిస్టెంట్, చెల్లూరు షుగర్ ఫ్యాక్టరీ, పానింగిపల్లి గ్రామము, కె.గంగవరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు పరిధి ***(ఆర్-8)***
2. కొరిపల్లి వీర వెంకట సత్యన్నారాయణ మూర్తి, S/o. సత్తియ్య, పాణింగిపల్లి గ్రామం, కె.గంగవరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు పరిధి (ఆర్-11)
-రెస్పాండెంట్లు

సదరు పై నెంబరు గల ఐ.పి.నందు పిటీషనరును దివాలా తీసిన వ్యక్తిగా ప్రకటించమని శ్రీ కోర్టు వారి ముందు పిటీషను దాఖలు చేసియున్నారు. సదరు పై నెంబరు గల ఐ.పి.లో మీరు ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ మీరు తీసుకోనందున శ్రీ కోర్టు వారు పబ్లికేసన్ ద్వారా మీకు నోటీసులు ఆర్డరు వేసినారు. సదరు ఐ.పి. 5/2019 వాయిదా ది. 25-2-2025వ తేదీన ఉన్నది. కావున **ది. 25-02-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు గాని, మీ తరపు ప్లీడరు గారు గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మనవి చేసుకొనవలెను. లేని ఎడల సదరు పై నెంబరు గల ఐ.పి. మీ పరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

నేతల మోహనరావు
అడ్వకేట్, కొత్తపేట
రామచంద్రాపురం సెల్: 9848973473
తేది: -02-2025 7995189857